# సూర్య
17వ వసంతంలోకి

రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

శనివారం 9 డిసెంబర్ 2023 | పేజీలు : 8


## వెంకమ్మగూడలో నూతన ఎమ్మెల్యే వీర్లపల్లికి ఘన స్వాగతం



నందిగామ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 07): నందిగామ మండలం వెంకమ్మగూడ గ్రామాన్ని శుక్రవారం షాద్‌నగర్ నూతన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సందర్శించారు. ఈసందర్భంగా స్థానిక నాయకులు గుండాల సాములయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, వీర్లపల్లి అభిమానులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో వీర్లపల్లికి ఎదురేగి అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం గ్రామానికి చెందిన వడ్డె శ్రీను నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో వీర్లపల్లి శంకర్ పాల్గొని పూజలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో వెంకమ్మగూడ కాంగ్రెస్ నాయకులు గుండాల సాములయ్య, చిర్ర నర్సింహులు, బండ మల్లేష్, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు వడ్డే శ్రీను, నాయకులు గుండాల వేణుగోపాల్, మొగిలిగిద్ద రాఘవేందర్, వడ్డె కృష్ణయ్య, మొగిలిగిద్ద దేవేందర్, గుండాల నర్సింహులు, మొగిలిగిద్ద మాధవులు, గుండాల శేఖర్, యాదగిరి, బండ అశోక్, శ్రీకాంత్, కుమ్మరి సాములయ్య, గుండాల శ్రీశైలం, ఎం. అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఆర్‌టిసి బస్సుల్లో

# మహిళలకు ఉచిత ప్రయాణం





మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 8)ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆరు గ్యారెంటీలలో భాగంగా శనివారం నుండి మహిళలు, బాలికలు, విద్యార్థినులు, థర్డ్ జెండర్‌లకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ ప్రకటించింది. ఈ సందర్భంగా బస్ బవన్‌లో ఉన్నతాధికారులతో కలిసి టీ ఎస్‌ఆర్‌టిసి ఎండి విసి సజ్జనార్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మార్గదర్శకాలను వివరించారు. హైదరాబాద్‌లోని అసెంబ్లీ ప్రాంగణంలో శనివాసం మధ్యాహ్నం 1.30నిమిషాలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహిళలకు ఉచిత ప్రయాణం పథకాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. సిఎం. ప్రారంభించగానే మధ్యాహ్నం 2గంటల నుండి రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్ ప్రయాణం మహిళలకు అందుబాటులో వస్తుందని అన్నారు. మిగతా 2లో

## సైలెంట్‌గా ఏడు మర్డర్స్ కేసుల్లో ఉన్న హంతక కిల్లర్ ఈజీగా కటకటాల్లోకి

- గుట్టుగా ఆరు హత్యలు, 7వ హత్యతో గుట్టు రట్టు
- హంతక కిల్లర్ అరెస్ట్, రిమాండ్
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ శేఖర్ గౌడ్, సిఐ రాజేందర్ రెడ్డిలు



తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 08)ః మహిళలు,ముఖ్యంగా అడ్డ కూలీలనే టార్గెట్ చేస్తూ చిన్నచితక డబ్బులకు ఆశ, నమ్మించి హత్యలు చేసిన ఓ సైలెంట్ కిల్లర్ ను తాండూరు టౌన్ పోలీస్ లు ఎట్టకేలకు తనదైన శైలిలో అరెస్ట్ చేసి ప్రబుద్ధుడు చేసిన పాపాలను కక్కించారు.ఇందుకు సంబంధించిన వివరాలను శుక్రవారం నాడు తాండూరు డిఎస్పి శేఖర్ గౌడ్,సిఐ రాజేందర్ రెడ్డి లు వివరించారు. తాండూరు పట్టణంలోని అడ్డమీది నుంచి అదృశ్యం ఐన ఒక మహిళ గురించి తాండూరు పట్టణ పోలీసులకు ఫిర్యాదు అందింది.కర్ణాటక రాష్ట్రం గుల్బర్గా జిల్లా మద్గాల్ గ్రామానికి చెందిన సర్వాభీ(42)ప్రతిరోజు పని నిమిత్తం తాండూరులోని శాంత్ మహల్ చౌరస్తా అడ్డమీదికి వచ్చేది. ఆమె అదృశ్యం అయినట్టు వారం రోజుల క్రితం ఫిర్యాదు రావడం తో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తును వేగవంతం చేశారు. ఆమె మృతదేహం తట్టేపల్లి అడవిలో కుళ్లిపోయి ఉన్నట్టు పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి సీసీ కెమెరాను పరిశీలించగా దారురు మండలం అల్లిపూర్ గ్రామానికి చెందిన కిష్టప్ప ఆమెను తీసుకెళ్లినట్టు బయట పడింది. మిగతా 2లో

## దోస్త్ మేరా దోస్త్...!

- నా కొరకు కష్టపడ్డ స్నేహితుల రుణం తీర్చుకుంటా
- విజయం అనంతరం చిన్ననాటి స్నేహితున్ని సత్కరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



నందిగామ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 07): దోస్త్ మేరా దోస్త్, తుమ్ హై మేరీ జాన్ అంటూ ఓ సినిమా రచయిత రాసిన పాటను గుర్తుకు తెచ్చేలా ఒకే ఊరు, ఒకే బడిలో చదివి రాజకీయాల్లో సైతం మిత్రుని గెలుపుకొరకు అహర్నిషలు శ్రమించి ఎమ్మెల్యేగా గెలిపించుకున్న చిన్ననాటి మిత్రుడైన సీనియర్ జర్నలిస్టు దార యాదయ్యను శుక్రవారం జర్నలిస్టు కావలి ప్రభాకర్‌యాదవ్, స్థానిక నాయకులతో కలిసి షాద్‌నగర్ నూతన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రేమతో ఆలింగనం చేసుకొని సత్కరించడం స్నేహం విలువను చాటింది. తన గెలుపు కొరకు అహర్నిషలు శ్రమించిన నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజలతో పాటు 1986వ ఎస్సెస్సి బ్యాచ్‌కు చెందిన బాల్యమిత్రులు, పూర్వవిద్యార్థులకు ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ రుణపడి వుంటానని తెలిపారు. నియోజకవర్గ ప్రజలు, మిత్రులు, పెద్దల సలహాలు, సూచనలతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు శక్తివంచన లేకుండా పాటు పడాతానని వీర్లపల్లి ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో వీర్లపల్లి బాల్యమిత్రులు, నాయకులు పాల్గొన్నారు.

## ఇస్లాం మత ఇస్తేమా కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ సి. నారాయణ





వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 08)ః పరిగి మండల పరిధిలో జనవరి మాసం 5,6,7 తేదీలలో నిర్వహించనున్న ఇస్లాం మత ఇస్తేమా కార్యక్రమం నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో సంబంధిత అధికారులు, ఇస్లాం మత పెద్దలతో ఇస్తేమా ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మూడు రోజుల పాటు నిర్వహించే ఇస్తేమా సభకు అవసరమైన మిషన్ భగీరథ నీరు, విద్యుత్తు, రోడ్ల ఏర్పాటు వాహనాలకు పార్కింగ్ స్థలంతో పాటు పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. ఇట్టి పనులు చేపట్టేందుకు మండల స్థాయి అధికారులను కూడా భాగస్వాములు చేయాలని సూచించారు. ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను సోమవారం నుండి ప్రారంభించాలని సూచించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ, ఇస్తే మాకు దాదాపు 2 లక్షల మంది హాజరవుతారని, మొదటి ప్రాధాన్యతగా నీరు విద్యుత్ సదుపాయాలను అవసరం మేరకు కల్పించాలని కలెక్టర్ ను కోరారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా ఈ ఈ లు చల్మారెడ్డి, బాబు శ్రీనివాస్, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ కుమార్, పరిగి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసన్, విద్యుత్ శాఖ ఇంజనీర్లు, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నివర్గాల ప్రజలంతా తెలంగాణలో నియంత పాలనకు చరమగీతం పాడారు

**-తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డిలను సత్కరించిన దళపతిగౌడ్ -కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే అన్నివర్గాల ప్రజలకు సమ న్యాయం : యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు**





మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 07): నియంత పాలనకు చరమగీతం పాడేందుకు అన్ని వర్గాల ప్రజలంతా కాంగ్రెస్‌ను ఆదరించారని యువజన కాంగ్రెస్ మాడ్గుల మండల అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్ అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ అనంతరం తొమ్మిదిన్నరేండ్ల కాలంగా ఏకపక్ష విధానాలతో పాలనగావించిన బిఆర్‌ఎస్‌కు ఈ ఎన్నికల్లో ప్రజలంతా గుణపాఠం చెప్పి టిపిసిసి అధ్యక్షులు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్‌కు పట్టంగట్టారని ఆయన పేర్కొన్నారు. కల్వకుర్తిలో కాంగ్రెస్‌అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి గెలుపుతో పాటు తెలంగాణలో రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుపట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, అందుగుల సింగిల్‌విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్, మాడ్గుల మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, లంబాడ హక్కుల పోరాటసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేనావత్ బాలునాయక్, ఎల్‌హెచ్‌పిఎస్ రంగారెడ్డి జిల్లా కార్యవర్గసభ్యులు జటావత్ లాలునాయక్, యూత్ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి గౌని సురేష్‌గౌడ్, నాయకులు బద్ది సైదులు, కసిరెడ్డి సేవాదళం అధ్యక్షులు మెకానిక్ బాబాలతో కలిసి హైద్రాబాద్‌లో కల్వకుర్తి నూతన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపినట్లు దళపతిగౌడ్ వివరించారు. అదే విధంగా కల్వకుర్తిలో కాంగ్రెస్ గెలుపుకు అహర్నిషలు కృషిచేసిన మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డిని శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలుపడం జరిగిందని దళపతిగౌడ్ వివరించారు. అదే విధంగా మాడ్గుల మండల పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గుండె రాజశేఖర్‌గౌడ్ కల్వకుర్తి నూతన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపినట్లు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దళపతిగౌడ్ వివరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారని ఆయన తెలిపారు.

# అయ్యప్ప మాలధారణ అత్యంత పవిత్రమైనది

**-అయ్యప్ప దేవాలయ నిర్మాణానికి రూ.5లక్షల విరాళం అందజేసిన ఎల్మేటి జైపాల్‌రెడ్డి -విరాళ దాతను సత్కరించిన అయ్యప్పమాలధారణ భక్తులు, గురుస్వాములు**





నందిగామ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 07): నిష్టనియమాలతో చేపట్టే అయ్యప్ప మాలధారణ అత్యంత పవిత్రమైనదని కొత్తూర్ మండలం పెంజర్ల గ్రామానికి చెందిన ఎల్మేటి జైపాల్‌రెడ్డి అన్నారు. అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయంగా తోచిన విరాళం అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. నందిగామ మండల కేంద్రం సమీపంలోని అయ్యప్ప ఆలయాన్ని శుక్రవారం ఎల్మేటి జైపాల్‌రెడ్డి కుటుంబీకులతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా అయ్యప్ప మాలధారణ భక్తులు, గురుస్వాములతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాలధారణ భక్తులు, గురుస్వాములు ఎల్మేటి జైపాల్‌రెడ్డి,ఆయన సతీమణి సునీతరెడ్డి, కుమారుడు తనీష్‌రెడ్డిలను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఆయన అయ్యప్ప ఆలయ నిర్మాణానికి 5లక్షల రూపాయల విరాళం అందజేశారు. అనంతరం 1000 మంది అయ్యప్ప మాలధారణ భక్తులకు ఎల్మేటి జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో భక్తి శ్రద్ధలతో, నియమ నిష్టలతో అయ్యప్ప మాలలు ధరించిన, అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం అదృష్టంగా భావిస్తున్నామని, అయ్యప్ప స్వామి దయ ఎల్లప్పుడూ మా కుటుంబ సభ్యులపై ఉండాలని వేడుకున్నారు. అయ్యప్ప ఆశీస్సులతో ప్రతియేటా మాలధారణ భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేస్తున్నామని పేర్కొన్నారు. అదే విధంగా నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్పస్వామి దేవాలయ నిర్మాణానికి 5లక్షల రూపాయల చెక్కును గురుస్వామి సతిషన్ నాయర్ కుమారుడు గిరిషన్ నాయర్‌కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వావిలాల హరిజీవన్, బాతుక లక్ష్మయ్యయాదవ్, ఎదిర శ్రీకాంత్ గౌడ్, వంకాయల రాంరెడ్డి, బంటారపు జంగయ్యగౌడ్, వడ్ల రమేష్ చారి, చించేటి కృష్ణ, బి,కృష్ణ, నవాబ్‌పేట శేఖర్‌గౌడ్, నారాయణగౌడ్, కావలి మల్లేష్, కావలి ప్రభాకర్ యాదవ్, నిరంజన్‌గౌడ్, శివకుమార్, నాట్కో శ్రీనివాస్, వన్నం బాలరాజు, పోచయ్య, దాస్, దేవాలయం పూజారి షణ్ముకం స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ప్రజాప్రతినిధుల ఆర్థిక సహాయం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 07): కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన మహ్మద్ షబ్బీర్ అనారోగ్యంతో బాదపడుతూ మృతిచెందారు. ఈమేరకు విషయం తెలుసుకున్న కడ్తాల్ జడ్‌పిటిసి జర్పుల దశరథ్‌నాయక్, సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, వైస్ ఎంపిపి ఆనంద్‌లు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి షబ్బీర్ కుటుంబీకులను పరామర్శించారు. అనంతరం జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా జడ్‌పిటిసి 5వేల రూపాయలతో పాటు సర్పంచ్ గూడురు లక్ష్మినర్సింహ్మారెడ్డి 5వేల రూపాయలు, వైస్ ఎంపిపి ఆనంద్ 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వారి వెంట వార్డు సభ్యులు చంద్రయ్య రైతు సమన్వయసమితి గ్రామకమిటి అధ్యక్షులు మంగళపల్లి నర్సింహ్మా, నాయకులు జహంగీర్, రావూఫ్, జావిద్, ఇర్షాద్, శ్రీశైలం, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సైలెంట్‌గా ఏడు మర్డర్స్ కేసుల్లో ఉన్న హంతక కిల్లర్ ఈజీగా కటకటాల్లోకి

***మొదటిపేజీ తరువాయి...*** ఆ కిల్లర్ ను అదుపులోకి తీసుకొని వివరాలు రాబట్టగా గతంలో ఆరు మర్డర్ కేసుల్లో సంబంధం ఉన్నట్టు, ఒక మర్డర్ కేసులో రెండేళ్లు జైలు శిక్ష కూడా అనుభవించినట్లు చెప్పారు. కిల్లర్ పై వికారాబాద్ పోలీసులు గతంలో రౌడీ షీట్ కూడా ఓపెన్ చేశారు.ముఖ్యంగా మహిళలను అడ్డమీది ఉన్నవారినే టార్గెట్ చేస్తూ కూలి పని ఉన్నదని, వివిధ ప్రాంతాలకు తీసుకెళ్లి హత్యలు చేయడం అలవాటుగా చేసుకున్నాడు. కొన్ని కేసుల్లో ఎలాంటి ఆధారాలు దొరకకపోవడంతో కేసులను మూసివేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఎట్టకేలకు కిల్లర్ కిష్టప్ప నుండి అన్ని వివరాలు రాబట్టినట్లు వారు వెల్లడించారు. నింధితుని పై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు డీఎస్పీ శేఖర్ గౌడ్, సిఐ రాజేందర్ రెడ్డిలు తెలిపారు.

# నేటి నుండి ఆర్‌టిసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం

***మొదటిపేజీ తరువాయి...*** పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటి ఆర్టినరి, మెట్రో ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో మహిళలకు ఉచితంగా ఉంటుందని, కేవలం తెలంగాణ రాష్ట్ర నివాసిత మహిళలకే ఉచిత ప్రయాణం వర్తింపు అని అన్నారు. స్థానికత ధ్రువీకరణ కోసం గుర్తుంపు కార్డులు కండక్టర్లకు చూపించాలని అన్నారు. కిలోమీటర్ల పరిధిలో ఎలాంటి పరిమితులు లేవని అన్నారు. ప్రయాణించే ప్రతి మహిళలకు జిరో టికెట్ మంజూరు చేయబడుతుందని అన్నారు. అంతరాష్ట్ర సర్వీసులను తెలంగాణ పరిధిలో మాత్రమే ఉచిత ప్రయాణం వ ర్తిస్తుందన్నారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే దాదాపు 40వేల మంది డ్రైవర్లు, కండక్టర్లతో శుక్రవారం మధ్యాహ్నం రెండు సార్లు వర్చువల్‌గా సమావేశం నిర్వహించామని తెలిపారు. మొదటి వారం రోజులు ఎలాంటి ఐడి కార్డులు లేకుండా ప్రయాణం చేయవచ్చుని, వాటికి అయ్యేవ్యాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిసికి రియంబర్స్‌మెంట్ చేస్తుందన్నారు.

# రహదారుల వెంట వ్యర్థాలను వేయరాదు

**– కడ్తాల్ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి**




కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 07): పారిశుధ్య కార్యక్రమానికి సహకరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజారోగ్యపరిరక్షణకు ప్రభుత్వం చేస్తున్న కృషిలో గ్రామపంచాయతీపాలక వర్గం చేపట్టే చర్యలకు ప్రజలంతా సహకరించాలని కడ్తాల్ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి అన్నారు. శుక్రవారం కడ్తాల్ గ్రామ పంచాయతీ పరిధిలో శ్రీశైల ప్రధాన రహదారి వెంట గ్రామ పంచాయతీ సిబ్బంది నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రహదారుల పక్కన పడవేసిన ప్లాస్టిక్‌ను సిబ్బంది సహాయంతో సేకరించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ రహదారుల గుండా ప్లాస్టిక్ వేయరాదని, వ్యర్థాలను రోడ్ల వెంట వేయడం వలన తీవ్రమైన ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. వ్యర్థాలను రోడ్ల వెంట వేసిన వారికి గ్రామ పంచాయతీ తరపున జరిమానా విధించనున్నట్లు హెచ్చరించారు. జాతీయ రహదారులలో నిర్వహించే పారిశుధ్య నిర్వహణ పనులు గ్రామపంచాయతీలకు పెనుబారంగా మారాయని తెలిపారు.అదేవిధంగా గ్రామంలో అంతర్గత రోడ్ల వెంట ఉన్న వ్యర్థాలను సిబ్బంది సాయంతో తొలగించారు. గ్రామ ప్రజలు సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బందితో పాటు కార్యదర్శి రాఘవేందర్, వార్డు సభ్యులు రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్టేషన్ ధారూర్ మెథడిస్ట్ జాతరలో అన్నదానం

★ ఎంవైఆర్. అరుణ్ కుమార్



ధారూర్, మేజర్ న్యూస్ (8 డిసెంబర్): మండల పరిధిలోని దోర్నాల్, స్టేషన్ ధారూర్ గ్రామాల మధ్య కాగ్న నది ఒడ్డున కొనసాగుతున్న 101 మెథడిస్ట్ జాతర ఉత్సవాలలో తాండూర్ వాసి ఎంవైఆర్. అరుణ్ కుమార్ శుక్రవారం జాతరకు వచ్చిన సుమారు 3000 మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుణ్ణి ప్రేమించి మేలు చేసే వారు ఎటువంటి ఫిర్యాదులు కలిగియుండరు. ప్రేమలో తన ఉద్దేశ్యం ప్రకారం పిలువబడే వారి మంచి కోసం అన్ని పనులు చేయగల వర్ణించలేని శక్తి దేవునికి ఉంది అనగా, వారి జీవితంలో దేవుని చిత్తం తప్ప భూమిపై ఆశయంతేనివారు, తమకు స్వార్థపూరిత ఉద్దేశ్యం ఉన్నవారు, ఈ అద్భుతమైన వాగ్దానాన్ని ఎప్పటికీ వారసత్వంగా పొందలేరు. మన జీవితాల్లో దేవుని చిత్తాన్ని మనం పూర్తిగా అంగీకరించినట్లయితే, భూమిపై మన జీవితంలోని ప్రతి క్షణం ఈ వాగ్దానాన్ని స్వతంత్రించుకోవచ్చు. ఇతరులు అనుకోకుండా లేదా ఉద్దేశపూర్వకంగా మనకు చేసే ఏదైనా మేలులేదా కీడు యొక్క ఈ వడపోత గుండా వెళుతుంది మరియు అద్భుతమైన ముగింపుతో మనలను చేరుతుంది. ఈ విధంగా దేవుడు మన కోసం ప్రణాళిక వేసుకున్న గొప్ప ప్రయోజనాల్లో ఒకటి, మనం ఎల్లప్పుడూ క్రీస్తు పోలికగా రూపాంతరం చెందుతాము. ఈ అద్భుతమైన వచనంలోపేర్కొన్న షరతులను నెరవేర్చిన ఎవరికైనా, ఈ ఫిల్టర్ ప్రతిసారీ మేలు చేస్తూనే ఉంటుంది. మనం మేలుచేస్తే, ఎవ్వరూ మనకు హాని చేయలేరు అని చాలా స్పష్టంగా పేర్కొంది. దురదృష్టవశాత్తుఈ రోజు తెలిసినట్లుగా, మనలో చాలా మందికి ఈ అద్భుతమైన వచనంతెలియదు. ఏదేమైనా, ఈ వాగ్దానం ప్రజలందరి కొరకు మేలుతో తమహృదయాలను నింపుకున్న వారికి మాత్రమే. అటువంటి విశ్వాసికి హాని చేయటం ఏ దయ్యమునకు లేదా మనిషికి ఎప్పుడూ అనుమతించబడదు. అందువల్ల, ఇతరులు నాకు అన్యాయం చేశారు అని ఒక క్రైస్తవుడు ఫిర్యాదు చేసినప్పుడల్లా, నేను దేవుణ్ణి ప్రేమించను. దేవుడు తన చిత్తం చొప్పున నన్ను పిలవలేదు. మేలుచేయడంలో నేను తీవ్రంగా లేను అని చెప్తున్నట్లుగా ఉంటుంది. లేకపోతే, ఇతరులు అతని కోసం ఏమి చేసినా అది మేలుగా మార్చబడేది. అతను ఫిర్యాదు చేయడానికి ఏమీ లేదు. మా పరలోకపుతండ్రీ నిన్ను ప్రేమిస్తున్న మరియు నీ మార్గంలో మేలుచేసే మాకుఎటువంటి హాని కలుగదుమరియు మాకు ఫిర్యాదు ఏమీ లేదు. ఈ విధంగా కొనసాగడానికిమా మీద కృపను చూపండి. ప్రభువైన యేసుక్రీస్తు నామమున ప్రార్థిస్తున్నాంతండ్రీ, ఆమేన్. అని మెథడిస్ట్ ఉత్సవాలలో ప్రతి సంవత్సరం అన్నదానం చేస్తున్నామని అన్ని దానాల కన్నా అన్నదానం మహా గొప్పదని ఆయన అన్నారు. భక్తులకు అన్నదానం చేయడం తృప్తిని ఇస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వరూప్ కుమార్, ప్రసాద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఏర్పాటైన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు టిఎన్‌జిఓ యూనియన్ సభ్యులు



యూనియన్ సభ్యులు

వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 08): నూతనంగా ఏర్పాటైన రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ ఆవరణంలో యూనియన్ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎ. రేవంత్ రెడ్డికి వారి మంత్రి వర్గ సభ్యులకు వికారాబాద్, తాండూరు, పరిగి ఎమ్మెల్యేలు గడ్డం ప్రసాద్ కుమార్, మనోహర్ రెడ్డీ, రామ్మోహన్ రెడ్డిలకు టిఎన్‌జిఓ యూనియన్ పక్షాన జిల్లా ఉద్యోగుల పక్షాన శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం చేపట్టే ప్రతి సంక్షేమ పథకాల్ని ప్రజలకి మరియు ప్రతి వ్యక్తికి చెరవేసేలా ప్రతి ఉద్యోగి పని చేస్తారని తద్వారా ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొస్తామని ఈ ప్రభుత్వానికి ఉద్యోగులు ఎల్లపుడూ సహకరిస్తారని అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జిఓ జిల్లా అధ్యక్షులు యం. శివకుమార్‌రితో పాటు కార్యదర్శి అజ్మత్ పాశ, అసోసియేట్ అధ్యక్షులు నర్సింలు, వికారాబాద్ తాలూకా అధ్యక్షులు మల్లేష్ గౌడ్, కార్యవర్గ సభ్యులు విజయ కుమార్, హీరలాల్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడి పూజ



పడి పూజలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు

పూడూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 08): ఆద్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ప్రతి ఒక్కరు ఆద్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని బీజేపి జిల్లా ఉపాధ్యక్షులు మల్లేశం ముదిరాజ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం శివరామరాజు స్వామి ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మహా పడి పూజ అంగరంగా వైభవంగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి స్వాములు, భక్తులు పెద్ద ఎత్తున హాజరు కావడంతో గ్రామం మొత్తం అయ్యప్ప నామ స్మరణంతో మారుమ్రోగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వెలుగొందాలని అయ్యప్ప స్వామిని కోరినట్లు తెలిపారు. అన్నదాన ప్రభువులుగా మల్లేశం ముదిరాజ్ స్వాములకు, భక్తులకు అన్నదాన ప్రసాదాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నవ్య నర్సింహా రెడ్డి, నాయకులు అనంతరాములు, జంగయ్య, వీరేశం, రాజు, సత్యనా రాయణ, శుభాన్, చంద్రశేఖర్, బీజేపి నాయకులు గ్రామ పెద్దలు, మహిళలు, యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటూ.. ప్రజల కోసం పోరాడుతా

- మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి
- పుట్టాపహాడ్‌లో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 08): రాజకీయంలో గెలుపు, ఓటములు సహజం అని ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల నిర్ణయాన్ని గౌరవించాలని పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారి కష్ట సుఖాలలో పాలు పంచుకుంటానని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండలం పరిధిలోని పుట్టాపహాడ్ గ్రామంలో మండల బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల నిర్ణయాన్ని స్వాగతిస్తూ అధికారంలో లేకపోయినా ప్రజా సమస్యల పట్ల పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు ఎవరూ బాధ పడవద్దు, అధైర్యపడొద్దు అండగా ఉంటానని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ పథకాలు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకలు అమలు చేయడంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన ప్రజల తరఫున పోరాటం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రాందాస్ నాయక్, రైతుబంధు మండల అధ్యక్షుడు కెబి రాజు, చౌడపూర్ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, మండల నాయకులు హరికృష్ణ, పులి రాములు, రాజప్ప, మలే కృష్ణయ్య గౌడ్, సార శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన బిఆర్ఎస్ కార్యకర్తలు

# మంచన్‌పల్లి గ్రామంలో ఉచిత వైద్య శిభిరం

- అందరు సద్వినియోగం చేసుకోవాలి
- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లక్కం సత్యానారయణ



పూడూర్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 08): ఉచిత వైద్య శిభిరాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ సీనిరయర్ నాయకులు లక్కం సత్యనారాయణ పేర్కొన్నారు. మండల పరిధిలోని మంచన్‌పల్లి గ్రామంలో పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించాలని ఉద్దేశ్యంతో మహావీర్ ఆసుపత్రి సిబ్బందితో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేశామన్నారు. ఆయన మాట్లాడుతూ... పేదలకు కార్పోరేట్ స్థాయిలో వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో ఉచిత హెల్త్ క్యాంపును ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచామన్నారు. వయోవృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు అందించడం జరిగిందన్నారు. మా గ్రామానికి వైద్య సేవలు అందించిన మహావీర్ ఆసుపత్రి డాక్టర్లకు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్. క్రిష్ణ, బాబయ్య, వెంకటయ్య, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

★ సంఘం అధ్యక్షుడు వెంకట్ రాం రెడ్డి



వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

బషీరాబాద్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 08): బషీరాబాద్ మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయంలో వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంఘం అధ్యక్షుడు వెంకట్ రం రెడ్డి, ఉపాధ్యక్షులు అజయ్ ప్రసాద్ కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

మండలంలోని నవద్గి, మైల్వార్, నవల్గా దమర్చెడ్ గ్రామాల్లో నాలుగు కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏ-గ్రేడ్ ధాన్యం ధర రూ. 2 203, చొప్పున ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. గ్రామాల్లో దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఈఓ బందప్ప, ఉపాధ్యక్షులు అజయ్ ప్రసాద్ ,సభ్యులు అశోక్ గౌతం, తదితరులు పాల్గొన్నారు.

# అద్రాస్ పల్లి ప్రభుత్వ భూమిని కాపాడాలి

- అద్రాస్ పల్లి గ్రామ పంచాయతీ పాలక వర్గం డిమాండ్
- మేడ్చల్ కలెక్టరేట్ ముందు ధర్నా



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 08): అద్రాస్ పల్లి ప్రభుత్వ భూమిని కాపాడాలని గ్రామ పంచాయతీ పాలక వర్గం జిల్లా కలెక్టరేట్ ముందు గ్రామ సర్పంచ్ బోయిని లలిత, ఉప సర్పంచ్ జహంగీర్ లు గ్రామస్తుల తో కలిసి ధర్నా చేశారు. శుక్రవారం ప్రైవేటు వ్యక్తులు ప్రభుత్వ భూములను కబ్జా చేశారని... అట్టి భూమిని కబ్జా చేసిన అక్రమార్కుల నుంచి వెంటనే కాపాడాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ముందుమూడు చింతలపల్లిమండలం అద్రాస్ పల్లిగ్రామస్తుల తో కలిసి, పంచాయతీ పాలక వర్గంఆందోళన చేపట్టారు. అద్రాస్ పల్లి గ్రామ సర్వేనెంబర్ 235లోసుమారు 15 ఎకరాలప్రభుత్వ భూమి కబ్జాకు గురి అయిందంటూ... గతంలో అప్పటి కలెక్టర్ కు, తహశీల్దార్ కుచాలా సార్లు ఫిర్యాదులు చేశామన్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదుచేసినా పట్టించు కోలేదని ఆరోపణలు చేశారు. జిల్లా రెవెన్యూ ఉన్నతాధికారులు స్పందించి వెంటనే కబ్జా చేసినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆభూమిని కాపాడాలంటూ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యాంజల కవిత, యాంజల శ్రీను, నాగ లక్ష్మీ, నాగరాజు, శ్రీను, రాజు, లక్ష్మీ, మణెమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ప్రారంభమైన ప్రజా పాలన

▶▶ వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి ▶▶ ఆరు గ్యారంటీలపై సంతకంతో సీఎం రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( డిసెంబర్ 08): తెలంగాణలో నిజమైన ప్రజా పాలన ప్రారంభమైనదని వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీలపై సంతకం చేయడంతో హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం మండలంలోని నేదునూరు గ్రామంలో రంగారెడ్డి జిల్లా మైనార్టీ సెల్ ప్రధానకార్యదర్శి ఎండి అఫ్జల్‌బేగ్ ఆధ్వర్యంలో సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...ఘడీల పాలనకు చరమగీతం పాడిన ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివద్దే ధ్యేయంగా పని చేస్తూ ప్రజలకు సేవకులుగా ఉంటూ కాంగ్రెస్ పాలన కొనసాగుతందని తెలిపారు. గత ప్రభుత్వంలో దళితులతో పాటు అన్ని వర్గాలను సైతం మోసం చేసిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందని విమర్శించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో అభివృద్ధి సాధ్యమని ప్రజలు పట్టం కట్టారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు అంకగళ్ళ సంజీవ, నీరటి పెంటయ్య, యంజాల్‌రెడ్డి, ఎండి, పాషా, యండి మిస్కన్‌ఖాన్, బుక్క పాండు రంగా రెడ్డి, పాపగళ్ల సుధాకర్, మహేష్, శ్రీను, కృష్ణ, శంకర్, జగన్, భిక్షపతి, మైసయ్య, కుమార్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కేఎల్ఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన జల్ పల్లి బిఎస్పీ నేతలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్08):రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణం స్వీకారం చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరికల జోరు కొనసాగుతుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.జల్ పల్లి మున్సిపాలిటీకి చెందిన బహుజన సమాజ్ పార్టీ నాయకులు ఆదిల్లా మహేష్ కుమార్, నాగిర్ల మాధవ్, యంజాల వినోద్ కుమార్, కొండ వెంకటేష్ గౌడ్ శుక్రవారం జల్ పల్లి మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండీ అబ్దుల్ భారీ ఆధ్వర్యంలో కేఎల్ఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు మేలు జరుగుతుందని పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని గ్రహించి పార్టీలో చేరుతున్నమని అన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ పద్మావతి గోదా సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

### కాంగ్రెస్ పార్టీ డిసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి హాజరై, ప్రత్యేక పూజలు



బాలాపూర్ మేజర్ న్యూస్(డిసెంబర్ 08); మీర్ పేట్ గ్రామంలో పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర కళ్యాణానికి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహేశ్వర నియోజకవర్గం లోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శ్రీశ్రీ పద్మావతి గోదా సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షుడు చల్లా హాజరై ప్రత్యేక పూజలు చేసి వారితోపాటు అదేవిధంగా మండల అధ్యక్షులు ఆవుల యాదయ్య, ఏ. బ్లాక్ అధ్యక్షరా లు కవిత ఆనంద్, కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు గల్లా శ్రీకాంత్, ఆలయ కమిటీ అధ్యక్షులు ఆవుల రమేష్, గ్రామ సర్పంచ్ బస్వా శ్రీశైలం ,ఎం పీ టి సి పెంటల రాయప్ప, గ్రామ ఉపసర్పంచ్ పోతుల నర్సింగ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గల్లా యాదయ్య, సుభాష్ రెడ్డి, రాజకుమార్, జయంత్, కమ్మరి యాదయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న చల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆ గోదా సమేత వెంకటేశ్వర స్వామిని వేడుకున్నట్లు తెలిపారు.

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను సన్మానించిన పాత్రికేయులు



కొందుర్గు, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 8 ) :షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్‌ను పాత్రికేయులు, పూలమాల, శాలువతో ఘనంగా సన్మానించారు. శాసన సభ్యులు ఎన్నికైన వీర్లపల్లి శంకర్ శుక్రవారం కొందుర్గు మండల కేంద్రానికి గెలుపొంది మొదటి సారిగా మండలానికి వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ నేతలు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం పాలనను కొనసాగిస్తామని తెలిపారు. బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు అండగా నిలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రంగారెడ్డికి ఘనంగా శాలువతో సన్మానం

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోసుపల్లి వీరేష్ కుమార్



యాచారం మేజర్ న్యూస్ ( డిసెంబర్ 08) ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి ఇబ్రహీం పట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోసు పల్లి వీరేష్ కుమార్ ఆధ్వర్యంలో తొర్రూర్ పార్టీ కార్యాలయంలో ఘనంగా శాల్వాతో సన్మానించారు. శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతమైన మాట్లాడుతూ ఇంద్రమ్మ రాజ్యంలో ప్రతి నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు మహిళలకు సమన్యాయం జరిగేటట్లు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముడువు వెంకటేష్. నరాల వెంకటేష్. కొంగరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కసిరెడ్డిని కలిసిన దివ్యాంగులు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ డిసెంబర్ 8 : కల్వకుర్తి ఎమ్మెల్యేగా నూతనంగా ఎన్నికైన కసిరెడ్డి నారాయణరెడ్డిని ఆమనగల్ పట్టణానికి చెందిన దివ్యాంగులు చుక్క వెంకటయ్య, ప్రభాకర్ లు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. నూతనంగా కల్వకుర్తి ఎమ్మెల్యేగా ఎన్నికైనందున ఆయనకు పూలే బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గం లోని దివ్యాంగుల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ని కోరినట్లు వారు మేజర్ న్యూస్ కు తెలిపారు.

## ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా భరత్ నియామకం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ డిసెంబర్ 8 : ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఆమనగల్లు పట్టణానికి చెందిన భరత్ రెండోసారి ఎన్నికయ్యారు. ఈ మేరకు ఢిల్లీ లో ఈనెల 7వ తేదీ నుండి 10 వరకు జరుగుతున్న ఏబీవీపీ 69 జాతీయ మహాసభ లో భాగంగా 42వ తెలంగాణ రాష్ట్ర మహసభల సందర్భాన్ని పురస్కరించుకొని తనపై నమ్మకంతో 2వ సారి ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా నియమించడం జరిగిందని భరత్ తెలిపారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి నా వంతు మరింత బాధ్యతతో పోరాడుతానని ఏబీపీ రాష్ట్ర శాఖకు.. సహకరించిన విభాగ్ ఏబీవీపీ నాయకులకు భరత్ కృతజ్ఞతలు తెలిపారు.

## కెసిఆర్‌ను పరామర్శించిన సబితాఇంద్రారెడ్డి

మహేశ్వరం,మేజర్‌న్యూస్(డిసెంబరు8): బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరగా కోలుకోవాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆకాంక్షించారు.శుక్రవారం యశోద ఆస్పత్రిలో కేసీఆర్‌ని సబితాఇంద్రారెడ్డి పరామర్శించారు.కుటుంబ సభ్యులను కలిసి మాట్లాడారు. యావత్ తెలంగాణ ప్రజల ఆశీస్సులతో బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ త్వరగా కొలుకుంటారని ఈ సందర్భంగా పేర్కొన్నారు.



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 8) ః చేవెళ్ల ప్రభుత్వ పాఠశాల(బాలికలు)లో శుక్రవారం సెల్ఫ్ గవర్నమెంట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు తరగతుల్లో పాఠాలు బోధించారు. విద్యార్థులు ఎంఈవోగా, ఎంపీడీవోగా, ప్రధానోపాధ్యాయురాలు తయారు అయ్యి తమ విధులను సమర్థవంతంగా నిర్వహించి అందరిని అలరించారు. సెల్ఫ్ గవర్నమెంట్ కార్యక్రమం విద్యార్థులందరూ సంతోషంగా నిర్వహించడం పట్ల ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

సూర్య



# పత్తి దిగుబడి పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది

## ★ పత్తి రైతులకు శాస్త్రవేత్తల సూచన



తొండ పల్లి గ్రామంలో పత్తిరైతు పొలంను పరిశీలిస్తున్న దృశ్యం

పరిగి మేజర్ న్యూస్ (డిసెంబర్ 08)ః పత్తి దిగుబడి పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని పత్తి రైతులకు శాస్త్రవేత్తలు సూచించారు. శుక్రవారం పరిగి మండల పరిధిలోని తొండపల్లి గ్రామంలో ఏరువాక కేంద్రం, తాండూర్ వారి ఆధ్వర్యంలో సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాటన్ రీసెర్చ్ వారి ప్రత్యేక ప్రాజెక్టులో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ పరిశోధనా స్థానం, ఏరువాక కేంద్రం, తాండూర్ వారి ఆధ్వర్యంలో సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాటన్ రీసెర్చ్ వారి ప్రత్యేక ప్రాజెక్టులో భాగంగా తొండపల్లి గ్రామంలో అధిక సాంద్రత పత్తి సాగు చేసిన రైతు రామి రెడ్డి పొలంలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ శ్రీ. టి. లక్ష్మణ్... మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పత్తి దిగుబడి నిలకడగా ఉందని, దీనిని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతులకు సూచించారు. అదేవిధంగా అధిక సాంద్రత పత్తి ఆవశ్యకతను రైతులకు వివరించారు. నవంబర్ నెలలో ఇటువంటి క్షేత్ర ప్రదర్శనలు పూడురు మండలం చింతలపల్లి, మేడిపల్లి, గట్టుపల్లి గ్రామాలలో కూడా నిర్వహించినట్లు తెలిపారు.

ఈ పద్ధతిలో పంట కా లం త్వరగా పూర్తయి జనవరి మాసంలో రెండో పంటగా పెసర, మినుములు వేసుకొని రైతులు అదనపు ఆదాయాన్ని పొందవచ్చునని రైతులకు వివరించారు. అలాగే సరైన దూరం వరసల మరియు మొక్కల మధ్యన 90-15 సెంటీ. మీటర్ల దూరంతో వితుక్కోవచ్చని వివరించారు. అనంతరం డాక్టర్ బి. వెంకటేష్ (వై.పి-2) మాట్లాడుతూ... అధిక సాంద్ర పత్తిలో ఎరువుల, కలుపు మరియు నీటి యజమాన్యం గురించి క్లుప్తంగా వివరించారు. తదనంతరం ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త సి. యమున మాట్లాడుతూ.. పత్తిలో ఆశించే వివిధ రకాల చీడపీడలైన గులాబి రంగు పురుగు యాజమాన్యంలో భాగంగా, రైతులు పురుగును ఆశించిన పువ్వులను గుర్తించి సరైన మందులను పిచికారి చేయాల్సిందిగా సూచించారు. అలాగే పత్తిలో ఆశించే తామర పురుగులు, తెల్ల దోమ పచ్చ దోమ, పిండి నల్లి మరియు కాయ తోలుచు పురుగుల సమగ్ర యాజమాన్య చర్యలను రైతులకు వివరించా. అధిక సాంద్రత పత్తిలో ఆశించే తెగుళ్ళైన వేరు కుళ్ళు తెగులు, ఎం డు తెగులు, తలమాడు తెగులు, ఆకుమచ్చ తెగుళ్ళ లక్షణాలు, వాటి యజ మాన్య చర్యలను రైతులకు వివరించారు. లింగాకర్షణ బుట్టలు, పసుపు రంగు జిగురు అట్ట ముక్కల ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామల రైతులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజా తీర్పుని గౌరవిస్తాం..

- కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు...
- పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

పరిగి మేజర్ న్యూస్ (డిసెంబర్ 08)ః గత నెల 30న జరిగిన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజా తీర్పుని గౌరవిస్తామని పరిగి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు పరిగి పట్టణంలోని తన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత పది సంవత్సరాలుగా.. కేసీఆర్ సారాధ్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు సక్రమంగా అందే విధంగా వాటిని అమలు చేస్తూ అభివృద్ధి పథంలో.. నడిపించామన్నారు. గత 10 సంవత్సరాలు పరిగి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజల్లో ఉన్నామని ఇక ముందు కూడా ఉంటామని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా నవంబర్ 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను నమ్మి కాంగ్రెస్ పార్టీని గెలిపించారని అందుకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పథకాలు అన్నిటిని



ప్రజలకు అందే విధంగా అమలు చేయాలన్నారు. ఇక ముందు కూడా ప్రతిపక్ష హోదాలో ప్రజలకు అందుబాటులో ఉంటూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకలు అమలు చేయడంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన ప్రజల తరపున పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆర్ ఆంజనేయులు, పరిగి పట్టణ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, ఎంపీపీ అరవింద్ రావు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు ఎదిరే క్రిష్ణ, తంగేడి పల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిపి మొదలుకొని అధ్యక్షా వరకు

# ప్రసాద్ కుమార్ రాజకీయ ప్రస్థానం

మర్పల్లి మేజర్న్యూస్ (డిసెంబర్08)కాంగ్రెస్ పార్టీలో సాదారణ మెంబరుగా కొనసాగి ఓ మిడియా ప్రతినిధి సలహాలో రంగారెడ్డి జిల్లా యస్సీ సెల్ అద్యక్షునిగా రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టిమొదటి సారే ఎంపిపిగా మొదలుకొని రాష్ట్రమంత్రీగానేడు అసెంబ్లీ అద్యక్షునిగా ఎనిక కావడం హర్షించ దగ్గ వషయమని మండల ప్రజలుహర్షం వ్యక్తం చేస్తూన్నారు.మర్పల్లి మండలంలోని కొటమర్పల్లి గ్రామం నుండి 2001లో ఎంపిటిసిగా ఎన్నికైమర్పల్లి మండల ఎంపిపిగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు.ఎంపిపిగా ఉంటూ మండల ప్రజలతో,అధికారులతో ప్రతి మంగళవారం అధికారులు ప్రజాసమస్యలపైఅప్పుడే మాట్లాడి పరిష్కరించే వారుఅధికారులు సైతం ప్రసాద్కుమార్ పని తీరుకు హర్షం వ్యక్తంచేసేవారు. 2001నుండి 2006 వరకు ఎంపిపిగా కొనసాగిన ప్రసాద్కుమార్2007లో భైఎలక్షన్లు రావడంతో కాంగ్రెస్ పార్టీనుండి వికరాబాద్ ఉపెన్నికలలో భారి 30 వేలమెజార్టీతో గెలుపొందారు.2009లో మళ్ళి జనరల్ ఎలక్షన్లు రావడంతో మళ్ళి పోటిలోఉండి మళ్ళి గెలిచారు. కిరన్కుమార్రెడ్డి సి.ఎం ఆద్వర్యంలో జౌళిశాఖ మంత్రీగా పదవిని చేపట్టారు.రెండు సంవత్సరాల పాటు మంత్రీగా పలు అభివృద్ధి పనులు చేస్తూజిల్లాలో ఏగ్రామంలో కార్యక్రమాలైన మంచి చెడ్డలకు హాజరవుతూ ఎవ్వరైనా చనిపోతే అంత్యక్రియలకు 5000 ఇచ్చేది.టిఆర్యస్ గాలి వీయడంతో 2014 మొదలుకొని 2018 రెండు పర్యాయాలు ఒటమిని చవి చూశారు అయినపట్టు విడువని విక్రమార్కునిలాటిఆర్యస్ వారు ఎన్ని ఆఫర్లు విసిరినా త్రునప్రాయంగా చూస్తూ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగి నియేజకవర్గంలోనే ఉంటూ ప్రజలలో మమేకమై ప్రేమవాత్సల్యంపంచడం వారికే చెల్లింది.ఆయన లేకున్న ఆయన కూతురుసైతం అదే తరహాలోఇటీవల మండలంలో ప్రచారంకు వచ్చి మంచి చెడ్డలో పాలుపంచుకోవడం ఆకుటుంబబానకే చెల్లుతుందని పలువు ప్రశంశించారు.నేడు ఏకంగా తెలంగాణా అసెంబ్లీ స్పీకర్గా ఎన్నిక చేయం,సి.ఎం స్పీకర్లు ఒకే జిలాలకు చెందడం అనుకున్నంత అభివృద్దిసాధిస్తుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తూన్నారు.వేచిచూడాలి మరి.



## తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన పరిగి కాంగ్రెస్ నాయకులు రియాజ్



పరిగి మేజర్ న్యూస్ (డిసెంబర్ 08)ః తాండూరు శాసన సభ్యులుగా నూతనంగా ఎన్నికైన బుయ్యని మనోహర్ రెడ్డిని పరిగి కాంగ్రెస్ నాయకులు రియాజ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేగా నూతనంగా ఎన్నికైన మీరు నియోజక వర్గానికి ఎన్నిరంగాల్లో అభివృద్ధి చేసి ప్రజల మన్ననలు పొందాలని, నిరంతరం ప్రజా సేవలో ఉండాలని ఆకాంక్షించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



వివాహాది కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (డిసెంబరు 8):
కొడంగల్ మండల పరిధిలోని రుద్రారం గ్రామానికి చెందిన నర్సప్ప కుమారుడు ఉపాధ్యాయుడు బసంత్ వివాహాది కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఆర్.ఆనంద్రెడ్డి, నాయకులు వెంకటయ్యగౌడ్, గోపాల్రెడ్డి తదితరులు హాజర య్యారు. శుక్రవారం తాండూర్లోని కోకట్ రోడ్డులో గల ఫంక్షన్ హాలులో జరిగి న వివాహాది కార్యక్రమానికి వారు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## దర్గాలో మైనారిటీ నాయకుల ప్రార్థనలు



దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న మైనారిటీ నాయకులు

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (డిసెంబరు 8): కొడంగల్ ఎమ్మెల్యే ఎనుముల రేవంత్రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో మైనారిటీ నాయకులు దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. శుక్రవారం కొడంగల్ మండల పరిధిలోని పాత కొడంగల్లోని హజరత్ షేక్ ఇబ్రహీమ్ బలిఖి రహెమతుల్లా అలైహి దర్గాలో మైనారిటీ నాయకులు అబ్దుల్ కరీం, ఆసిఫ్ఖాన్, ఎస్ఎం.గౌసన్, నయీం, ఎండీ.హమీద్, అశ్వాక్, సిరాజుద్దీన్, వాహేద్, ఎండీ,రిజ్వాన్ తదితరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. కొడంగల్ నుంచి గెలుపొందిన రేవంత్రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి సీఎం కావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు.

## ఎమ్మెల్యే ప్రసాద్ కుమార్కు శుభాకాంక్షలు తెలిపిన పడాల బాబు



మోమిన్పేట్,మేజర్న్యూస్ (డిసెంబర్ 08)ః తెలంగాణ శాసనసభ స్పీకర్గా నియమితులు అవుతున్న వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ను నగరంలో శుక్రవారం టిపిసిసి జయింట్ కన్వీనర్ పడాల బాబు కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. గతంలో వికారాబాద్ నుండి గెలుపొంది మంత్రిగా పనిచేసిన గడ్డం ప్రసాద్ కుమార్ను ఆ పార్టీ అధిష్టానం తెలంగాణ నూతన అసెంబ్లీ స్పీకర్గా ని య ా ం ి ం చ ా ం అభినందనీయం అన్నారు. గడ్డం ప్రసాద్ కుమార్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని పడాల బాబు ఆకాంక్షించారు.

# రాజశేఖర్ రెడ్డిని మరిపించే నాయకుడవుతాడు మన రేవంత్ రెడ్డి

**★ టిపిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల రఘువీర్ రెడ్డి**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రఘువీరారెడ్డి

ధారూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 8)ః రాజశేఖర్ రెడ్డిని మరిపించే నాయకు డవు తాడు మన రేవంత్ రెడ్డి అని టిపిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల రఘువీర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శుభం కన్వెన్షన్ హాల్లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డిని మరిపించే నాయకుడు అవుతాడని రాష్ట్రంపై పూర్తి అవగాహన ఉన్న నాయకుడు మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. రాష్ట్రాన్ని దోచుకోవాలనే ఆలోచన లేదని రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే నాయకుడు మా సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. వికారాబాద్‌లో ఒక్కసారి ఓడిపోయిన ఎమ్మెల్యే మరోసారి ఎమ్మెల్యేగా గెలవడం సాధ్యం కాదని కొందరు అన్నప్పటికీ అది సాధ్యమని మన ఎమ్మెల్యే ప్రసాద్ కుమార్ చరిత్రను సృష్టించాడని అన్నారు. రాష్ట్ర నుండి వార్డు మెంబర్ వరకు నాయకులు కార్యకర్తలు కష్టపడి పార్టీకి పనిచేసి గెలిపించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుజ్జయ్య గౌడ్, అశోక్ ముదిరాజ్, మాజీ ఎంపీటీసీలు మాన్సింగ్, రమేష్ కృష్ణ, మైనార్టీ నాయకులు ముజాఫద్దీన్, బాబా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## సౌది అరేబియాలోని కింగ్ అబ్దుల్ అజీజ్ విశ్వ విద్యాలయంలో మైనారిటీ విద్యార్థులకు పూర్తి నిధులతో స్కాలర్‌షిప్

**★ జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిణి సుధారాణి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 08)ః సౌది అరేబియాలోని కింగ్ అబ్దుల్ అజీజ్ విశ్వ విద్యాలయం 2024 విద్య సంవత్సరానికి గాను మైనారిటీ విద్యార్థులకు పూర్తి నిధులతో స్కాలర్షిప్ ఇవ్వనుందని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ధరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, దీనికి వివిద విభాగాలలో మాస్టర్ మరియు పిహెచ్‌డి,డిగ్రీ ప్రోగ్రాం కోర్సులు కొనసాగిం చడానికి ఉపయోగ పడుతుందని అన్నారు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు. ఇతర పూర్తి వివరాలకు (:https://graduatestudies.kau.edu.sa/Content-306-EN-278671)లో పొందుపరచడం జరిగిందని తెలిపారు. ఈ నెల 28 వరకు ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకోగలరని తెలిపారు.

## ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి శుభాకాంక్షల వెల్లువ : సన్మానించిన పలువురు నాయకులు





మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 08) : ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యేగా మల్‌రెడ్డి రంగారెడ్డి గెలుపొందడంతో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరుట్ల సర్పంచ్ కొంగర విష్ణువర్దన్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ జెనిగే వెంకటేష్ , మాజీ ఎంపీపీ కొర్ర శ్రీనివాస్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఆవుల మల్లేష్‌ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం ఎమ్మెల్యేను కలిసి ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో చెన్నారెడ్డి గూడ సర్పంచ్ కిషన్ నాయక్, ఉపసర్పంచ్ పరమేష్, ఆరుట్ల ఎంపిటిసి కావలి శ్రీనివాస్, మాదగోని జంగయ్య గౌడ్, నాయకులు సుంకరి పాండు గౌడ్, అనంగల్ల యాదయ్య, కావలి బుగ్గ రాములు, ముచ్చర్ల వెంకటేష్, గ్యార దేవేందర్, పెంటయ్య, రమేష్, పరమేష్, మారగోని రాజయ్య గౌడ్, గద్దం సత్తయ్య గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



రామ్మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 08)ః

పరిగి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నూతనంగా ఎన్నికైన రామ్మోహన్ రెడ్డిని కుల్లచర్ల మండల కాంగ్రెస్ నాయకులు శుక్రవారం రామ్మోహన్ రెడ్డి నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పరిగి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందడం తధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమ్మరి స్వామి, కర్రె వినోద్ కుమార్, గాదె వెంకటేష్, కేశవులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కోడింగ్ నైపుణ్యాలను పరిరక్షించుకోవాలి




ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(డిసెంబర్, 08): విద్యార్థులు కోడింగ్ నైపుణ్యాలను పరిరక్షించుకోవడానికి బ్లైండ్ కోడింగ్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఏఐ హెచ్‌ఓడి డాక్టర్ ఎ.మల్లికార్జునరెడ్డి అన్నారు. మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గల అనురాగ్ యూనివర్సిటీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగంలో ఐఈఈఈ–సీఎస్ ఆధ్వర్యంలో బ్లైండ్ కోడింగ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈవెంట్ విజేతలను కె.శ్రేయరెడ్డి, బి.కీర్తనలను ప్రొఫెసర్, డీన్ డాక్టర్ విజయకుమార్ అభినందించారు. ఈ ఈవెంట్ కోసం దాదాపు 180 మంది విద్యార్థులు నమోదు చేసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డాక్టర్ తృప్తి, విద్యార్థి సమన్వయకర్తలు ఐశ్వర్య, కార్తీక్‌రావు పాల్గొన్నారు.

### టీ కొట్టు హన్మంతన్నను సన్మానించిన మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: సిపిఐ పార్టీ ఆఫీసు దగ్గర 25 ఏళ్ల క్రితం ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నప్పుడు నిత్యం టీ తాగిన విషయాన్ని గుర్తు పెట్టుకుని హన్మంత్ అన్న దగ్గర టీ తాగిన మంత్రి పొన్నం ప్రభాకర్. అనంతరం ఆయనతో కొద్దిసేపు ముచ్చ టించి, యోగ క్షేమాలు తెలుసుకొని, నాటి నుండి నేటి వరకు టీ కొట్టు నడుపు కుంటున్న హన్మంతన్నను అభి నందించి, హన్మంతన్నకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి సన్మానిం చారు. ఈసందర్భంగా ఇన్నాళ్లయినా తనను మరిచిపోకుండా అందులోనూ మంత్రి స్థానంలో ఉండి కూడా ఈ హన్మంతన్నను గుర్తించి మరలా టీ తాగడానికి వచ్చినందుకు ఆనందంతో మనసు ఎంతో ఉప్పొంగిపోతుందని హన్మంతన్న తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.

### వీర్లపల్లి గెలుపుకు మొక్కుబడి చెల్లించుకున్న కాంగ్రెస్ నాయకులు



నందిగామ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 07): షాద్‌నగర్ అసెంబ్లీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ విజయం సాధించాలని గ్యాన్సిమియాగూడ ఎల్లమ్మను గతంలో మొక్కుకున్న నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం అమ్మవారి సన్నిధికి చేరి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా నిరంతరం ప్రజాశ్రేయస్సుకు తపించే వీర్లపల్లి విజయంతో పాటు తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకావడంతో షాద్‌నగర్ నియోజకవర్గమంతా సమగ్రాభివృద్ధి చెందుతుందని ఆనందం వ్యక్తం చేస్తూ వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు. ఎల్లమ్మ దేవతకు మొక్కుబడులు చెల్లించుకున్నవారిలో వీర్లపల్లి అభిమానులు, కాంగ్రెస్ నాయకులు గుండాల నరేందర్, కావలి హనుమంతు, కావలి సత్యనారాయణ, కావలి శివలింగం, పాండురంగం, బుగ్గ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## వార్డును అన్నిరంగాల్లో అభివృద్ధి పరచడమే లక్ష్యంగా కృషి

**ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఒకటవ వార్డు కౌన్సిలర్ చందుపట్ల వెంకట్‌రెడ్డి**



మండప నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న కౌన్సిలర్ చందుపట్ల వెంకట్‌రెడ్డి

ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(డిసెంబర్, 08): వార్డును అన్నిరంగాల్లో అభివృద్ధి పరచడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఒకటవ వార్డు కౌన్సిలర్ చందుపట్ల వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఒకటవ వార్డు పరిధిలోని ఎన్ఎఫ్‌నగర్ బివన్ పార్కులో మల్టీపర్పస్ మండప నిర్మాణ పనులకు శుక్రవారం స్థానిక కౌన్సిలర్ చందుపట్ల వెంకట్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. స్థానికుల బహుల ప్రయోజనాలకై మండప నిర్మాణం చేపట్టాలని మంత్రి మల్లారెడ్డి తనయుడు భద్రారెడ్డిని ఇటీవల కౌన్సిలర్ వెంకట్‌రెడ్డి కోరగా ఆయన విజ్ఞప్తితో స్పందించి అందజేసిన నగదుతో పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ గణపతి, దుర్గామాత, ఇతర అవసరాలకై మండప నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. దీనికి అంచన వ్యయం రూ. 5లక్షల కాగా ప్రస్తుతం రూ. 2లక్షలు నిర్మాణానికి ఇచ్చినట్లు తెలిపారు. తన వార్డులో సమస్యల పరిష్కారంతో పాటు అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తున్నట్లు ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బివన్, బిబూ కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వేతన సవరణలు పరిష్కరించడానికి 'పీఆర్‌సీ'ని వేయాలి

## రవి ప్రకాష్ టీఎన్జీవో'స్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 08)ః గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న టి.ఎన్.జీ.వో ల వేతన సవరణలను పరిష్కరించడానికి తక్షణమే పీఆర్సీ ని వేయాలని మేడ్చల్ జిల్లా టి.ఎన్.జీ.వో సంఘం కొత్త ప్రభుత్వాన్ని కోరింది. నూతన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపేందుకు జిల్లా టి.ఎన్.జీ.వో సంఘం శుక్రవారం కలెక్టరేట్ లో సమావేశమైంది. ఈ సందర్భంగా జిల్లా టి.ఎన్.జీ.వో సంఘం అధ్యక్షులు రవి ప్రకాష్ మాట్లాడుతూ...ప్రభుత్వ ఉద్యోగులందరికీ హెల్త్ కార్డ్‌ల ద్వారా సమగ్రమైన, అందుబాటులో ఉండే ఆరోగ్య కవరేజీని నిర్ధారించాలని సూచించారు. ఆర్థిక స్థిరత్వాన్ని నిర్ధారించడానికి ప్రతి నెల 1వ, తేదీన ఉద్యోగులందరికీ సకాలంలో జీతం పంపిణీ, పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ చేయాలన్నారు. అన్ని రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాల అమలు, పౌరుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడానికి ఉద్యోగులందరూ చురుగ్గా పాల్గొంటారని ఆయన వెల్లడించారు. పరిపాలనా ప్రక్రియలను క్రమబద్ధీకరించడానికి, కార్యకలాపాలను సులభతరం చేయడానికి ప్రస్తుత ఉద్యోగులపై పనిభారాన్ని తగ్గించడం, కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా ప్రస్తుతమున్న అన్ని ఖాళీలను నోటిఫికేషన్‌ల ద్వారా భర్తీ చేయాల్సిన ఆవశ్యకతను రవి ప్రకాష్ నొక్కి చెప్పారు. కొత్త ప్రభుత్వం పట్ల తమ సంతోషం , ఆశావాదానికి చిహ్నంగా ఉద్యోగులు స్వీట్లు పంచి, సాదర స్వాగతం పలికారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వంతో సహకరించి, నిబద్ధతో ఉద్యోగులమంతా పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో పాలు బాయి ఈశ్వర్, శామ్యూల్ పాల్,ఎస్. హరి యాదవ్,గిరికాంత్,జెవిడి మారుతి – ఇసి శ్రీచంద్, –ఇసిజేమ్స్ దాస్, కలెక్టరేట్ యూనిట్ ప్రెసిడెంట్‌రవికుమార్, సెక్రటరీభాస్కర్, పద్మజ, సుజాత, అనిత తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో

# రాష్ట్రం మరింత అభివృద్ధి



ఎమ్మెల్యే, స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



మంత్రి సీతక్కకు శుభాకాంక్షలు తెలుపుతున్నదృశ్యం

మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 08)ః తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీతక్క గిరిజన శాఖ మంత్రి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్‌ను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించడంతో వారికి శుభాకాంక్షలు తెలుపుతూ ఘనం గా సన్మానించి అభినందనీయమని రేవం త్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుందని జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేమారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ... కెసిఆర్ ప్రభుత్వ పాలనలో ప్రజలు విసుకు చెందారని అందుకే ప్రజ లు మార్పు కోరి కాంగ్రెస్‌ను గెలిపించారన్నారు. 6 గ్యారెంటిలతో రాష్ట్ర అభివృద్ధి లో ముందుకు సాగుతుందన్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాల మేరకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా పిఎసిఎస్ డైరెక్టర్ శేఖర్ పడాల బాబు నర్సింలు కృష్ణ హర్షం వ్యక్తం చేశారు.

# ఈ నెల 11న ప్రజావాణి



### జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 08)ః తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో భాగంగా తాత్కాలికంగా రద్దు చేయబడిన ప్రజావాణి కార్యక్రమాన్ని తిరిగి ఈనెల 11న ( సోమవారం) నుండి యధా విధిగా నిర్వహించడం జరుగుతుందని శుక్రవారం జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం సోమవారం ఉదయం 10:30 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించబడే ప్రజావాణి కార్యక్రమానికి హాజరై తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.

## మంత్రి సితక్కను కలిసిన మాజీ మార్కెట్ డైరెక్టర్ కుడుముల యాదయ్య



పరిగి మేజర్ న్యూస్ (డిసెంబర్ 08)ః తెలంగాణ రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి సీతక్కను శుక్రవారం హైదరాబాద్‌లో పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుడుముల యాదయ్య కలిశారు.

ఈ సందర్భంగా గురువారం మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సితక్కకు శుభాకాంక్షలు తెలియజే శారు. మంత్రి పదవితో గిరిజన సంక్షేమా నికి, అభివృద్ధి కి కృషి చేయాలని ఆకాంక్షించారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడికి ఘన సన్మానం



బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయునికి సన్మానిస్తున్న పిఆర్టియు నాయకులు

చౌడపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 08)ః చౌడపూర్ మండలం పరిధిలోని చాకాల్ పల్లి పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్తున్న శంకర్‌ను పాఠశాల, ఛాకల్ పల్లి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించడంలో వారి కృషి వెలకట్టలేనిదన్నారు. ఉపాధ్యాయులు పిల్లల భవిష్యత్తు కోసమే కృషి చేస్తారని, కష్టపడి చదివి ఉన్నత స్థితిలో ఉండాలన్నదే ప్రతి ఉపాధ్యా యుని ఆకాంక్ష అని విద్యార్థులకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంచందర్, రాజు, సర్పంచ్ రాములమ్మ శేఖర్,పాటశాల చైర్మన్ చెంద్రయ్య, సుధాకర్, కృష్ణయ్య, సుధాకర్, తదితరులు ఉన్నారు.

# నేటి నుండి ఆర్టీసీబస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం

### ★ పరిగి డిపో మేనేజర్ కరుణ శ్రీ



పరిగి మేజర్ న్యూస్ (డిసెంబర్ 08)ః నేడు మధ్యాహ్నం రెండు గంటల నుండి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించనున్నట్లు పరిగి డిపో మేనేజర్ కరుణశ్రీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు ఈ అవకాశాన్ని కల్పిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. జిల్లాలో ఆర్డినరీ మరియు ఎక్స్ ప్రెస్ బస్సులలో మహిళలు, బాలికలు, ట్రాన్స్ జెండర్స్ కు ఎలాంటి రుసుము లేకుండా ఉచితంగా ప్రయాణం చేయవచ్చని సూచించారు. ప్రయాణ సమయంలో ఏదైనా గుర్తింపు కార్డును చూపించి ప్రయాణించవచ్చని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మహిళలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు

## తెలిపిన బీజేఎంసీ నాయకులు



గండిపేట్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 08) : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు–2023లో భాగంగా రాజేంద్ర నగర్ నియోజకవర్గం బారాస ఎమ్మెల్యే అభ్యర్థి టి.ప్రకాష్ గౌడ్ భారి మెజారిటీతో 4వ సారి (హై ట్రిక్) ఎమ్మెల్యేగా గెలుపొం దిన శుభ సందర్భంగా ఎమ్మెల్యేని క్యాంప్ కార్యాలయం వద్ద కలిసి హార్థిక శుభాకాంక్షలు తెలిపిన బిజేఎంసీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధ్యక్షులు గోకరి ముదిరాజ్, రాము యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజు నాయక్, యూత్ ప్రెసిడెంట్ మల్లేష్ యాదవ్, గంగాని రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ బి ఆర్ కాలనీలో సిసి రోడ్ నిర్మాణ పనులు

- కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి చేసి చూపిస్తాం
- బీఎంసీ స్థానిక కార్పొరేటర్‌తో పాటు మేయర్



బాలాపూర్ మేజర్ న్యూస్(డిసెంబర్ 08); కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజా ప్రభుత్వం కొలువుతీరిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి చేసి చూపిస్తామని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ స్థానిక కార్పొరేటర్ తో పాటు మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. శుక్రవారం నాడు మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 23వ డివిజన్ ఎస్ బి ఆర్ కాలనీలో సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడారు.... ప్రజలు ఏ సమస్యలు లేకుండా ప్రశాంత జీవితం కొనసాగించే విధంగా కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తులో ప్రణాళికలు రూపొందిస్తుందనీ ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో రాళ్ల గూడెం శ్రీనివాసరెడ్డి, డి. ఈ.జ్యోతి రెడ్డి, ఏ ఈ ఈ వినీల్ గౌడ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డికి బీఆర్ఎస్ నాయకుల అభినందనలు



సబితాఇంద్రారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

కందుకూరు, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 08):

మహేశ్వరం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి భారీ విజయం సాధించడంతో బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. శుక్రవారం మండలంలోని రాచులూరు గ్రామ బీఆర్ఎస్ నాయకులు, సర్పంచ్‌శ్రీని వాస్ చారీ, మండల బీఆర్ఎస్ ఎస్సీ విభాగం అధ్యక్షుడు గుయ్యని సామయ్య ఆధ్వర్యంలో పుష్పగచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలోగ్రామ అధ్యక్షుడు యాదయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.